చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలి : డీసీ

కుత్బుల్లాపూర్, మే 23 : రోడ్లపై చెత్తను విచ్చలవిడిగా వేయకుండా ఎప్పటికప్పుడు శుభ్రంచేసి డంపింగ్‌యార్డుకు తరలించేలా తగిన చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ నర్సింహా సూచించారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో ఏఎంహెచ్ఓ డా.భార్గవ్‌తో కలిసి జవాన్లకు, ఎస్ఎఫ్ఏలకు చెత్తసేకరణపై ఆయన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూనే.. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ప్రజలకు చెత్తనుండి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జవాన్లు, ఎస్ఎఫ్‌లు పాల్గొన్నారు.

'ఆ దాడి ఘటనతో నాకు సంబంధం లేదు'

దుండిగల్,మే 23: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, డీ.పోచంపల్లిలో బుధవారం జరిగిన ఘటనతో తనకు ఎలాంటి సంబంధం లేదని పీసరి మహేందర్ రెడ్డి అనే వ్యక్తి స్పష్టం చేశారు. త్రిపుర కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన స్థలంలో జరిగిన దాడి సమయంలో తాను ఇక్కడలేనన్నారు.ఈ వివాదంలోకి తనను లాగడం బాధించిందన్నారు. ఈ భూ వివాదంతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన పేర్కొన్నారు.

వర్షం వచ్చిందంటే.. గుబులే..!

- వెస్ట్ జోన్ వ్యాప్తంగా 89 వర్షపునీరు నిలిచే ప్రాంతాల గుర్తింపు..
- నీరు నిల్వకుండా చర్యలు ..

వర్షపునీరు నిలిచిన ప్రాంతంలో చర్యలు చేపడుతున్న సిబ్బంది (ఫైల్)

మియాపూర్ , మే 23 : ఓ వైపు ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ మరోవైపు భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజల్లో ఆందోళన మొదలైంది. వారం క్రితం కురిసిన భారీ వర్షాలతో వెస్ట్‌జోన్ వ్యాప్తంగా నాలాలు నిండి పొంగిపొర్లాయి. దీంతో వర్షం వచ్చిన ప్రతిసారి ప్రజలు భయాందోళనతో గడుపుతున్నారు. అయితే.. గతంలో లోతట్టు ప్రాంతాలు, మ్యాన్‌హోల్స్, నాలాల వద్ద ప్రమాదాలు జరగడంతో.. ఇప్పుడు అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాలతో వెస్ట్‌జోన్ శేరిలింగంపల్లి పరిధిలోని 89 ప్రాంతాల్లో వర్షపు నీరు నిలుస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నెక్టార్ గార్డెన్ , త్రిశూల్ గ్రౌండ్, లింగంపల్లి అండర్ బ్రిడ్జి వంటివి తీవ్రమైనవిగా అధికారులు గుర్తించారు. ఇందులో 9 ప్రాంతాల్లో అత్యంత ప్రమాదకర పరిస్థితులున్నట్లు, మరో 8 ప్రాంతాల్లో భారీగా నీరునిలిచి రాకపోకలకు అంతరాయంగా ఉంటున్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో బాక్స్ డ్రైన్ల నిర్మాణం, నాలాల విస్తరణ వంటి చర్యలను సైతం చేపడుతున్నారు. ప్రతి ఏడాది వర్షాలకు ఇలాంటి చర్యలు చేపడుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం చూపకపోతుండటంతో ...పునరావృతం అవుతున్నా యి. తీవ్రవర్షాల సమయంలో నీరు నిలుస్తున్న ప్రాంతాల్లో అడుగు వేసేందుకు పాదచారులు, వాహనదారులు ఆందోళనలకు గురవుతున్నారు. వర్షపు నీరు వెళ్లేందుకు ఎక్కడ మ్యాన్‌హోల్ తెరిచి పెడుతున్నారో ? నాలాలకు పటిష్ట రక్షణ చర్యలు తీసుకోకుండా వదిలేసిన ప్రాంతాల్లో ఎటు వంటి ప్రమాదం సంభవిస్తుందోనన్న భయాందోళనలను వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇటీవల వర్షాల నేపథ్యంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, ఐఏఎస్ అధికారిణి స్నేహ శబరీష్ ఇంజినీరింగ్ సహా శానిటేషన్ ఇతర విభాగాలను మరింత అప్రమత్తం చేశారు. క్షేత్రస్థాయిలో వర్షపునీరు నిల్వ ఉండే ప్రాంతాలను ఇప్పటికే గుర్తించిన నేపథ్యంలో తగు నివారణ చర్యలను పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాలాలు, మ్యాన్‌హోళ్లను ఎప్పటికపుడు శుభ్రం చేయడంతోపాటు ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, తదితరులు

దుండిగల్, మే 23 : గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధిలోని శ్రీ నల్ల గుట్ట లక్ష్మీనరసింహస్వామివారి జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం జరిపిన కల్యాణ మహోత్సవంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూనశ్రీశైలం గౌడ్, సూరారం కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ, గాజులరామారం, సూరారం డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, భాస్కర్, నాయకులు కస్తూరి బాల రాజ్, కమలాకర్, నాగిళ్ల శ్రీనివాస్, అజయ్ ప్రసాద్ గుప్తా, పోలీసు గోవింద్ రెడ్డి, బాల కృష్ణారెడ్డి, సుంకరి శివ ముదిరాజ్, ముత్యాల పాగా రఘు, మూసాఖాన్, ఆలయ కమిటీ చైర్మన్ ఇంద్రసేనగుప్తా, సభ్యులు యాదగిరి, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

వంటల ప్రపంచంలో చెఫ్‌ల పాత్ర ఎనలేనిది

తెలంగాణ చెఫ్ అసోసియేషన్ వార్షిక వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

కొండాపూర్, మే 23 : వంటల ప్రపంచంలో చెఫ్‌ల పాత్ర ఎనలేనిదని తెలంగాణ చెఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెఫ్ ధర్మేంద్ర లంబా అన్నారు. మాదాపూర్‌లోని వెస్టిన్ హోటల్‌లో గురువారం నిర్వహించిన తెలంగాణ చెఫ్ అసోసియేషన్స్ 5వ వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చెఫ్ ధర్మేంద్ర లంబా ముఖ్య అతిథిగా హాజరై 'నీరు, ఆహారం, వినియోగం' అంశాలపై నిర్వహించిన చర్చలో పాల్గొన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లలో ముఖ్యమైనవి నీరు, ఆహారం, వినియోగం అన్నారు. వాటిని సరైన మార్గాల్లో వినియోగించుకోవాలని, వృధాను 100 శాతం అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చెఫ్‌లు, వివిధ రంగాల దిగ్గజాలు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ నల్ల పోచమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

దుండిగల్, మే 23 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయం పునఃనిర్మాణాంతరం జరుగుతున్న వార్షికోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. 11వ డివిజన్‌లోని శ్రీమహాలక్ష్మి మహాకాళి, మహా సరస్వతి, శ్రీశక్తి స్వరూపిణి శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, 11వ డివిజన్ కార్పొరేటర్ వాకలపూడి రంగరా యప్రసాద్, నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వాకల పూడి రంగరాయప్రసాద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయ ఆలయ కమిటీ చైర్మన్ నరసిం హా చారి, కమిటీ సభ్యులు మహేందర్‌రెడ్డి, ఎల్ల య్య, సంతోష్, మహేందర్‌యాదవ్, కుమ్మ రి రమేశ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ఆలయ ప్రథమ వార్షికోత్సవం

దుండిగల్, మే23: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి,12వ డివిజన్, ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2లోని శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. నిజాంపేట్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు వితరణ చేశారు.

ఆలయంలో పూజలు

మియాపూర్ , మే 23 : ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్‌లోని సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. ఈ పూజల్లో కార్పొరేటర్ వెంకటేశ్, స్థానిక నేతలు వాసు, భాస్కర్, సయ్యద్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టి, రాజేందర్, రాజు, రాజన్న బాబూరావు, కాకా, కృష్ణ, వనజ, అశ్విని, మాధవి, లావణ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న బండి రమేశ్

ఉచిత వైద్యశిబిరం అభినందనీయం

కేపీహెచ్‌బీ కాలనీ, మే 23 : ఆరోగ్యమే మహాభాగ్యమని, పేద ప్రజల కోసం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చున్నుపాషా ఆధ్వర్యంలో బాలాజీనగర్ డివిజన్‌లో నవయువక వినాయక మండపం వద్ద నిర్వహించిన ఉచిత వైద్యశిబిరా న్ని ఆయన ప్రారంభించారు. స్థానికంగా వారం రోజులపాటు నిర్వహించే వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక నేతలు వేణు, సంతోష్, శ్రీను, మల్లేశ్‌యాదవ్, మహేశ్‌గౌడ్, నయీం, మోసిన్, జోజమ్మ, తదితరులు ఉన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 23 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో గురువారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి.

టమాట కిలో రూ.27, వంకాయ 23, బెండకాయ 45, పచ్చిమిర్చి 55, బజ్జి మిర్చి 45, కాకర కాయ 35, బీరకాయ 35, క్యాబేజి 15, ఫ్రెంచ్ బీన్స్ 135, క్యారెట్ 40, కాలీఫ్లవర్ 21, దొండ 31, చిక్కుడు 70, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 19, క్యాప్సికం 55, ఆలుగడ్డ 32, కీరా 18, దోసకాయ 23, సొరకాయ 11, పొట్లకాయ (1) 18, కందగడ్డ 55, ఉల్లిపాకర 45, ఉల్లిగడ్డ 24, మామిడికాయ(1) 10 నుంచి 15, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 45, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 40, గుమ్మడికాయ 35, నిమ్మకాయలు(12) 65 నుంచి 75, మునగకాయ(1) 4 నుంచి 5, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 180, వెల్లుల్లి 240, చింతపండు 120, పండుమిర్చి 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

జేఎన్‌టీయూహెచ్ మాజీ వీసీకి సన్మానం



వర్సిటీ మాజీ వీసీ కట్టా నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న వర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది

కేపీహెచ్‌బీ కాలనీ, మే 23 : జేఎన్‌టీయూహెచ్ మాజీ వైస్ చాన్స్‌లర్ కట్టా నర్సింహా రెడ్డి పదవీ విరమణ సన్మానం ఘనంగా జరిగింది. గురువారం వర్సిటీలో జరిగిన సమావేశంలో మాజీ వీసీ కట్టా నర్సింహారెడ్డి, వర్సిటీ రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్‌రావులతో పాటు వర్సిటీలోని పలు విభాగాల అధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్సిటీ వీసీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నానని.. కొన్ని సందర్భాల్లో కఠినంగా వ్యవరించానని, పరిపాలనలో భాగంగా చేశానే తప్పా... ఎవరిపైన వ్యక్తిగతంగా కోపం లేదన్నారు. వర్సిటీ వీసీగా బాధ్యతలు నిర్వర్తించడం అదృష్టమని పేర్కొంటూ... బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించడానికి సహకరించిన వర్సిటీ అధ్యాపకులకు, సిబ్బందికి, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కట్టా నర్సింహారెడ్డిని పలు విభాగాల అధిపతులు, వర్సిటీ సిబ్బంది, విద్యార్థులు శాలువాలతో సన్మానించి పూలబొకేలు..జ్ఞాపికలతో సన్మానించారు.

సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్

కార్పొరేటర్ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీల ప్రజలు

మియాపూర్ , మే 23 : కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి వాటి పురోగతికి తోడ్పడుతానని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. కాలనీ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీ , డోవ కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ, వరదనీటి కాలువ, వీధి దీపాల సమస్యలపై స్థానికులు గురువారం కార్పొరేటర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ .. డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా యూజీడీని మరింత విస్తరిస్తున్నామన్నారు. వర్షాలతో ముంపు సమస్యలే కుండా వరద కాలువల నిర్మాణాలు చేపడుతున్నామని, అసంపూర్తిగా ఉన్న పనులను వేగవంతం చేయించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గాంధీ తోడ్పాటుతో డివిజన్ అభివృద్ధికి అధిక నిధుల మంజూరు కోసం కృషి చేస్తానని, కాలనీలను పురోగతి దిశగా నడిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రతినిధులు డాక్టర్ కౌస్తుభ్ శర్మ, రాజశేఖర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, వెంకట్, చైతన్య, నాగబాబు, ఉమాశంకర్, నరేంద్ర, కోటయ్య, పద్మనాభయ్య, మురళి, రమణయ్య, రమేశ్ పాల్గొన్నారు.

నో పార్కింగ్ బోర్డు.. అయినా యథేచ్ఛగా పార్కింగ్

అల్లాపూర్, మే 23 : మోతీనగర్ పరిధిలోని కబీర్‌నగర్ బస్టాప్ వద్ద వినాయక మండపం స్థలంలో అక్రమంగా వాహనాలు నిలుపుతున్నారు. దీంతో పరిసర నివాసితులు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారు. అయితే స్థానికుల ఫిర్యాదు మేరకు గతంలో బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు సదరు స్థలంలో ఉన్న వాహనాలను తొలగించి నో పార్కింగ్ బోర్డు ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల మళ్లీ పార్కింగ్ చేస్తున్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా పోలీసులు చర్యలు చేపట్టాలనిస్థానికులు కోరుతున్నారు.

హైదరాబాద్ చాంప్ భవేష్ రెడ్డి జోడి విజయం

బహుమతులను అందుకుంటున్న భవేశ్ రెడ్డి జోడీ

నేరేడ్‌మెట్, మే 23: బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ నిర్వహించిన హైదరాబాద్ జిల్లా చాంపియన్‌షిప్ టోర్నీలో యువ షట్లర్లు భవేష్ రెడ్డి, సాయిష్ జోడి విజేతలుగా నిలిచారు. మే20న మాదాపూర్‌లోని గేమ్‌పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమిలో అండర్ 13, 15, 17, 19 ఓపెన్ టోర్నీలు నిర్వహించారు. అండర్ 13 బాలుర డబుల్స్ ఫైనల్‌ల్లో భవేష్ రెడ్డి, సాయిష్ ద్వయం 21-14, 21- 19 తో దర్శ్ గోయల్, ద్రువ్‌సింగ్ జంటపై అద్భుత విజయం సాధించారు. టైటిల్ విజయంలో రాష్ట్ర టోర్నీలకు అర్హతసాధించారు. మొదటినుంచే అద్భుతంగా ప్రత్యర్థులను చిత్తు చేసి విజయం సాధించారు. అంతకు ముందు అండర్ 13 విభాగంలో క్రిష్‌వ్ ద్వయం 21-10,21-16తో భవేష్ రెడ్డిపై అద్భుత విజయం సాధించడంతో భవేష్ సిల్వల్ మెడల్‌ను సరిపెట్టుకున్నాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ వర్ధమాన మహిళా బాక్సర్ నిఖత్ జరీన్, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ చాముండేశ్వరినాథ్, బ్యాట్ జాయింట్ సెక్రటరి యూవీఎన్ బాబు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కోశాధికారి కే. వంశీధర్, బ్యాట్ ఆఫీస్ సెక్రటరి పీవీఎల్ కుమార్, శారద హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు.

కొత్తగూడ సబ్ స్టేషన్ పరిధిలో ..

కొండాపూర్, మే 23 : కొత్తగూడ సబ్‌స్టేషన్ పరిధిలోని గోల్డెన్ తులీప్, ఓయూ కాలనీ, మాధవ హిల్స్‌లో శుక్రవారం ఉదయం 11 నుంచి 12:30 గంటల వరకు , అలాగే.. ఖానామెట్, శిల్పా హిల్స్, గౌసియా కేఫ్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి 3:30వరకు , అన్నమాచార్య టెంపుల్ పరిసరాల్లో 3.30 నుంచి 5 గం టల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

మేడ్చల్ రవాణాశాఖ అధికారి రఘునందన్‌గౌడ్

డ్రైవింగ్ స్కూళ్ల నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్న రవాణాశాఖ జిల్లా అధికారి రఘునందన్‌రావు

కుత్బుల్లాపూర్,మే23 : స్కూళ్ల నిర్వాహకులు, డ్రైవర్లు రవాణా శాఖ నియమనిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మేడ్చల్ జిల్లా రవాణా శాఖ అధికారి రఘునందన్‌రావు సూచించారు. గురువారం పేట్ బషీరాబాద్‌లోని రవాణా శాఖ జిల్లా కార్యాలయంలో డ్రైవింగ్ స్కూళ్ల నిర్వాహకులకు కల్పించిన అవగాహన సదస్సులో ఆయన పలు సూచనలు ఇచ్చారు. డ్రైవింగ్ స్కూల్‌కు నేర్చుకోవడానికి వచ్చే అభ్యర్థులకు సీట్ బెల్ట్, సిగ్నల్ జంప్, అతివేగం తదితర బాధ్యతలపై ప్రథమప్రణాళిక నిబంధనల మేరకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరు బాధ్యతతో నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాల నివారణకు అవకాశం ఉంటుందని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వెహికిల్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది, జిల్లాలోని డ్రైవింగ్ స్కూళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 23 : కేపీహెచ్‌బీ కాలనీ విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ విద్యాసాగర్ ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కేపీహెచ్‌బీ కాలనీ ఎంఆర్‌వో కార్యాలయం రోడ్డు, ఫోస్టాఆఫీస్, చాకలిబండ, శివాలయం రోడ్డు, మహారాష్ట్ర బ్యాంక్, గ్లోబల్ ఎడ్జ్ స్కూల్, ఆర్ఆర్ చికెన్ సెంటర్, ఎల్ఐ జీ 302 నుంచి 384 వరకు, ధనలక్ష్మి సెంటర్, పరిసర ప్రాంతాల్లో .. అలాగే.. ఎంఆర్‌వో ఆఫీస్ రోడ్డు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-1, ఐసీఐసీఐ బ్యాంక్, పూజ ఎలక్ట్రికల్స్ షాప్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అన్నారు.

కూకట్‌పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో..

కూకట్‌పల్లి విద్యుత్ సెక్షన్ పరిధి..వివేకానందనగర్‌లోని వెంకటేశ్వరస్వామి టెంపుల్, ఏఎస్‌రాజు నగర్ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు , అలాగే.. మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఈనాడు కాలనీలో, అలాగే.. సాయంత్రం 3.30 నుంచి 5 గంటల వరకు వివేకానందనగర్, వడ్డేపల్లి నివాసం, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఏఈ చైతన్య తెలిపారు.

బాలాజీనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో..

బాలాజీనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని మూసాపేట జీహెచ్ఎంసీ కార్యాలయం, అంజనేయనగర్ చౌరస్తా పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు....అలాగే..సేవాలాల్‌నగర్ తండా, రెయిన్‌బో విస్తాస్, సైబర్‌సిటీ, పుల్లారెడ్డి కాంపౌండ్ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 3.50 గంటల వరకు , సాయంత్రం 3.50 నుంచి 5 గంటల వరకు ఐడీపీఎల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

గాయత్రి నగర్ ఫీడర్ పరిధిలో..

మాదాపూర్, మే 23 : 11 కేవీ గాయత్రి నగర్ ఫీడర్ పరిధిలోని గాయత్రి నగర్ పార్కు, హరిహర టెంపుల్, పద్మావతి హోటల్ ఎదురుగా ఉన్నటువంటి ప్రాంతాల్లో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, అలాగే.. 11 కేవీ సాయినగర్ ఫీడర్ పరిధిలోని 1,2,3,4,5 ఎస్ఏ సొసైటీ, హనుమాన్ టెంపుల్ సమీపం లో, స్వాతి స్కూల్, ఆంధ్రా బ్యాంక్ సమీపంలో మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరా యం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

మయూరినగర్ ఫీడర్ పరిధిలో..

మియాపూర్ , మే 23 : 11 కేవీ మయూరీనగర్ ఫీడర్ పరిధిలో విద్యుల్ లైన్ల మరమ్మతుల నిమిత్తం మయూరీనగర్, ఎస్‌బీఐ బ్యాంక్ లేన్ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 11-12.30 వరకు , 11 కేవీ లక్ష్మీనగర్ ఫీడర్ పరిధిలోని దోవ కాలనీ, లక్ష్మీ నగర్ ప్రాంతాల్లో 1-3 వరకు , 11 కేవీ న్యూ కాలనీ ఫీడర్ పరిధిలోని న్యూ కాలనీలో 3-5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు హైదర్‌నగర్ సెక్షన్ విద్యుత్ ఏఈ తెలిపారు.

పాపిరెడ్డి నగర్ ఫీడర్ పరిధిలో..

11 కేవీ పాపిరెడ్డి నగర్ ఫీడర్ పరిధిలోని పాపిరెడ్డినగర్ , ప్రగతి నగర్, రామకృష్ణానగర్ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 11-12.30 వరకు , 11 కేవీ పాపా రాయుడు ఫీడర్ పరిధి లోని పాపరాయుడు నగర్, ఏవీబీ పురం, రామారావు నగర్ , సాయిబాబా నగర్ ప్రాంతాల్లో 1.30-3 వరకు , 11 కేవీ నయన్ ఫీడర్ పరిధిలోని పాపారాయుడు నగర్, వైష్ణవీనగర్, రామారావు నగర్, నయన్ కన్‌స్ట్రక్షన్ ప్రాంతాల్లో 3.30-5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఆల్విన్ కాలనీ విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు.

శ్రీసాయికాలనీ ఫీడర్ పరిధిలో..

శ్రీసాయికాలనీ ఫీడర్ పరిధిలోని గాంధీనగర్, మారుతీనగర్, వెంకట్‌రాంరెడ్డినగర్ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12.30 వరకు , గిరినగర్ ఫీడర్ పరిధిలోని ఏపీహెచ్‌బీకాలనీ, కృష్ణా ఆర్కేడ్, గురుమూర్తినగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు , చింతల్ ఫీడర్ పరిధిలోని చింతల్ మెయిన్‌రోడ్డు, అయ్యప్ప టెంపుల్, చింతల్ బస్టాప్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3.30 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బోయిన్‌పల్లి సెంట్రల్ బ్రేక్‌డౌన్ (సీబీడీ) ఏడీఈ పణ్యాల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

బౌరంపేట్ సబ్‌స్టేషన్ పరిధిలో..

దుండిగల్, మే 23 : బౌరంపేట్ సబ్‌స్టేషన్ పరిధి, 11కేవీ కోకో కోలా ఫీడర్ పరిధిలోని సింహపురి కాలనీ, డోలార్ డ్రీమ్స్, ఎస్‌బీఐ కాలనీ, నెక్ట్‌విల్లాస్, గోకుల్‌బృందావన్, డీఆర్‌కేకళాశాల ప్రాంతాల్లో గురువారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సాయికిరణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

సంతానం విషయంలో గొడవ.. వ్యక్తి ఆత్మహత్య

కిరణ్‌కుమార్ రెడ్డి (ఫైల్)

శేరిలింగంపల్లి, మే 23: సంతా నం విషయంలో భార్యతో తరచూ జరుగుతున్న గొడవతో మనస్తాపానికి గురైన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడ